క్లుప్తంగా

వైభవంగా బాబా మందిరం వార్షికోత్సవం



చెరుకుపల్లి: చెరుకుపల్లి వీరరాఘవ పేటలో వేంచేసియున్న శ్రీ షిరిడీ సాయిబాబా మందిరం 29వ వార్షికోత్సవాన్ని గురువారం అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఆలయ ప్రధానార్చకులు మల్లెల కృష్ణమూర్తి పర్యవేక్షణలో పూజలు జరుగుతున్నాయి. కలశస్థాపన మరియు విఘ్నేశ్వర పూజతో వేడుకలను ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు రావూరి ఆంజనేయులు, దివి రాంబాబు, అన్నం మదన్‌మోహన్ రావు పాల్గొన్నారు. ఈ నెల 3వ తేదీ వరకు వేడుకలు ఉంటాయన్నారు.

చక్కెర ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకుంటాం



వేమూరు: జంపని షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల జీతాల బకాయిలు చెల్లిస్తామని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. గుంటూరు క్యాంపు కార్యాలయంలో 12 మంది ఉద్యోగులకు గురువారం ఆయన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చక్కెర ఫ్యాక్టరీ మూతపడటం ఎంతో బాధాకరమన్నారు. నిరుద్యోగ యువతకు, రైతు కూలీలకు ఉపయోగపడేలా మరొక కర్మాగారాన్ని ఏర్పాటు చేసేలా చూస్తామన్నారు. ఉద్యోగులకు సంబంధించిన జీతాల బకాయిలు చెల్లించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

చుండూరు (వేమూరు): అర్హులకు పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం కార్యాలయం వద్ద గురువారం ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. తెలుగు దేశం నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు కొల్లూరు మండల పరిషత్తు సమావేశం

కొల్లూరు: కొల్లూరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె. నరసింహారావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ అధ్యక్షతన సమావేశం జరగనుందన్నారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొనాలని కోరారు. ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించనున్నారు

కుల గణన అమలుకు నిర్ణయం హర్షణీయం

బాపట్ల టౌన్: దేశవ్యాప్తంగా కుల జనగణన అమలు చేయటం హర్షణీయమని సమాజ్‌వాది పార్టీ జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి, పేదలకు మజ్జిగ పంపిణీ చేశారు. మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వచ్చే జనాభా లెక్కల్లో కుల గణన కూడా చేపట్టనుందన్నారు. ఈ కార్యక్రమంలో విలియం బూత్ కాలేజీ ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జెట్టి జోసెఫ్, గండికోట వెంకట్రావు, కాంద్రు శరత్‌కుమార్, బోయిన సూరిబాబు కొమ్మన బోయిన ఫణి కుమార్ పాల్గొన్నారు.

గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలి

బాపట్ల: పెరిగిన జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం బాపట్ల పట్టణంలోని అంబేడ్కర్ భవన్‌లో ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్‌కుమార్ ధర్మ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు రిజర్వేషన్లు పెంచకపోవడం వల్ల ఏళ్లుగా అన్యాయం జరుగుతోందన్నారు. అంబేడ్కర్ సేవా సమాజం అధ్యక్షులు దగ్గుమల్లి కిరణ్ కుమార్, గిరిజన నాయకులు దేవరకొండ రాము, బ్రహ్మయ్య, దేవర ఎబినేజర్, శ్రీనివాసరావు, శామ్యూల్, పాల్గొన్నారు.

నర్సరీలతో ఉపాధి అవకాశాలు

బాపట్లటౌన్: నర్సరీల పెంపకంతోనే యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని నర్సరీ గ్రోయర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోపాలం రవీంద్ర తెలిపారు. గురువారం అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రవి గార్డెన్‌లో యువతకోసం బతుకు బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోపాలం రవీంద్ర మాట్లాడుతూ ఉపాధి కోరుకుంటున్న వారికి శిక్షణ ఇస్తామన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు చలపతిరావు, కార్యదర్శి కేవీ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవం



రేపల్లె: మున్సిపల్ కార్యాలయం వద్ద నినాదాలు చేస్తున్న ఏఐటీయూసీ నేతలు



బాపట్ల: మాట్లాడుతున్న సీహెచ్ గంగయ్య



బాపట్ల: జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకుడు తన్నీరు

బాపట్ల: కార్మిక దినోత్సవం స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధనకు సిద్ధం కావాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సీహెచ్ గంగయ్య అన్నారు. గురువారం పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి మజుందార్, పార్టీ సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై. భాస్కరరావు, కె .రవి కిరణ్, తిరుమల రెడ్డి, ఆర్టీసీ కుమార్, యోగానంద్, కె. నాగేశ్వరరావు పాల్గొన్నారు

బాపట్లలో...

పట్టణంలో పాత బస్టాండ్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆటో పాయింట్ వద్ద సీఐటీయూ జెండాను పట్టణ సీఐ ఆర్.రాంబాబు ఆవిష్కరించారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ గంగయ్య, సీఐటీయూ బాపట్ల జిల్లా కార్యదర్శి మజుందార్ మాట్లాడుతూ... మే డే స్ఫూర్తితో కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. అగ్రికల్చర్ బీటెక్, అగ్రికల్చర్ ఫుడ్ అండ్ సైన్స్, అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్, అగ్రికల్చర్ కాలేజీ, ఆర్టీసీ గ్యారేజ్, ఆర్టీసీ బస్టాండ్, ఏరియా ఆసుపత్రి, మరుప్రోలువారిపాలెం ఆటో వర్కర్ యూనియన్, రైల్వే స్టేషన్ ఆటో వర్కర్స్ యూనియన్, న్యూ బాపట్ల పాయింట్ చిన్న ఆటో వర్కర్స్ యూనియన్, ఆటో స్టాండ్ల వద్ద సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తిరుమలరెడ్డి, కుమార్, లక్ష్మణరావు, కోటేశ్వరరావు, భాస్కరరావు, నాగేశ్వరరావు, రవి కిరణ్, సాంబు, శ్రీనివాసులు, కె.శరత్, గోపి , బుచ్చిరాజు, శ్రీనివాసరావు, బ్రహ్మం, అంజి, గోపి, శీను, వలి, నాగబాబు పాల్గొన్నారు.

ఐక్య పోరాటానికి సిద్ధమవ్వాలి

కొల్లూరు: కార్మికులు ఐకమత్యంతో మెలుగుతూ పోరాటం ద్వారా హక్కులు కాపాడుకోవాలని తోకలవారిపాలెం సర్పంచి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. కృష్ణమోహన్ అన్నారు. తోకలవారిపాలెంలో వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఎం జెండాలను ఆవిష్కరించారు. కొల్లూరు సీఐటీయూ కార్యాలయం, బస్టాండ్ సెంటర్, అనంతవరం, పోతార్లంక గ్రామాలలో సీపీఎం, సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి వేములపల్లి వెంకట్రామయ్య, విశ్రాంత బ్యాంక్ అధికారి మేడికొండ అనిల్‌కుమార్, ఐద్వా జిల్లా నాయకురాలు టి.సుభాషిణి, సీపీఎం నాయకులు పంతగాని నాగమల్లేశ్వరరావు, బొనిగల సుబ్బారావు, తోడేటి సురేష్, పిల్లి మరియారావు, వి.రమేష్, ఎస్. దాసు, వి. నెహ్రూ, గాళ్ల రాంబాబు, రిక్షా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వి. నాగేశ్వరరావు, గోవింద్, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కాలం రాజు, రాజేష్, పంచాయతీ వర్కర్స్ శ్రీను, జ్యోతి, అంగన్‌వాడీ సిబ్బంది నళిని, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి

బాపట్ల: మే డే సందర్భంగా ప్రతి కార్మికునికి వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య పేర్కొన్నారు. మే డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్మికుల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఆటో కార్మికులకు, వివిధ వృత్తిదారులకు ప్రతి ఏడాది భరోసా కింద నగదు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం శివగంగ, కత్తులు వెంకటేశ్వర్లు, దేవర రాఘవ, చల్లా కొండలు, డి శివ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను రక్షించుకుందాం

బాపట్ల: ఏఐటీయూసీ సీపీఐ జెండాలను జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పలు ప్రదేశాల్లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గం కార్యదర్శి సన్నమూరి శ్రీనివాసరావు, సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి బక్క వెంకట రామకృష్ణారెడ్డి, ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంగా ఉండాలి

కర్లపాలెం: కార్మికులంతా ఐకమత్యంగా ఉండాలని ఏఐటీయూసీ బాపట్ల జిల్లా గౌరవ అధ్యక్షుడు, అధ్యక్షులు అక్కల నాగిరెడ్డి, షేక్ కరిముల్లా తెలిపారు. కర్లపాలెంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. నాయకులు హరిబాబురెడ్డి, శ్రీనివాసరావు, పిట్టు కాసులరెడ్డి, అక్కల నాగిరెడ్డి, స్వామిరెడ్డి, షంషుద్దీన్, సుబాని, షబ్బీర్, జిలాని, ఆటో, రిక్షా డ్రైవర్లు, కార్మికులు తదితరులు ఉన్నారు.

చందోలులో...

చందోలు గ్రామంలో ఎస్ఐ వెంకట శివకుమార్ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకుని అర్హులైన వారు వినియోగించుకోవాలని సూచించారు. భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితం

వేమూరు: కార్మికుల శ్రమ దోపిడీకి స్వస్తి పలికిన దినం మే డే అని సీఐటీయూ నాయకులు బొనిగల అగస్టీన్ అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు గేటు బయట జెండావిష్కరణ చేశారు. మండలంలోని జంపని గ్రామంలో జెండా ఎగుర వేశారు.

హక్కులను కాపాడుకోవాలి

చుండూరు(వేమూరు): మే డే స్ఫూర్తితో కార్మికులు హక్కులను కాపాడు కోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శ టి.కృష్ణ మోహన్ తెలిపారు. గురువారం సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. చుండూరు రైతు విభాగం నాయకులు కె. శ్రీమన్నారాయణ, ప్రజా సంఘాల నాయకులు డి. గోపి వెంకట రెడ్డి, వివిధ శాఖ కార్మికులు పాల్గొన్నారు.

కార్మికుల సేవలు అభినందనీయం

చెరుకుపల్లి: పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని పంచాయతీ కార్యదర్శి ఈవూరి విజయబాబు పేర్కొన్నారు. గురువారం సంపద తయారీ కేంద్రం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు, గాంధీ విగ్రహం వద్ద కార్మికులు, అధికారులు పతాకావిష్కరణ చేశారు. కార్మిక నాయకులు కొత్రా నాంచారయ్య, ఏసుబాబు, బాలాజీ, శివయ్య, వెంకట్రావు, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా ఉంటే ఎంతో మేలు

నగరం: కార్మికుల ప్రాణ త్యాగాల ఫలితమే మే డే అని డీవైఎఫ్ఐ నాయకుడు కేవీ లక్ష్మణరావు చెప్పారు. ముఠా రిక్షా, ఆటో కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో ఆయన ప్రసంగించారు. ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. తొలుత జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మరియదాసు నాయకులు గోపి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల: కార్మికుల హక్కుల సాధన ఉద్యమాలతో సాధ్యమని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్ పేర్కొన్నారు. న్యూడెమోక్రసీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేపట్టారు. మేకల ప్రసాద్ మాట్లాడుతూ ఎంతో మంది కార్మికులు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా స్పందించారని గుర్తు చేశారు. మాదాల నారాయణస్వామి కాలనీ, బాపట్ల డ్రైవర్స్ కాలనీ, పాండురంగాపురం రోడ్డు, మేకల సులోచన కాలనీ, వెదుళ్ళపల్లి పంచాయతీ ఎక్స్ ఎంపీ కొల్లా వెంకయ్య కాలనీలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోలమ్మ, కొండ అన్నమ్మ, ముప్పల పల్లవి, లాజరు, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.



రేపల్లె: కారుమూరు దుర్గా రైస్ మిల్ వద్ద నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు

త్యాగాలు చిరస్మరణీయం

రేపల్లె: సీఐటీయూ డివిజన్ కార్యదర్శి సీహెచ్ మణిలాల్ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండ్, ప్రభుత్వ వైద్యశాల, నెహ్రూ బొమ్మ సెంటర్, అంబేడ్కర్ పార్కు, అంకమ్మ చెట్టు సెంటర్, కారుమూరులోని పద్మాలయ రైస్ మిల్, వేజలవారి లంకలోని దుర్గా రైస్ మిల్ వద్ద పతాకాలను ఎగరవేసి విప్లవ జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కె.ఝాన్సీ, కె.వి.లక్ష్మణరావు, కె.రమేష్ బాబు, జె. ధర్మరాజు, వై.కిషోర్, కె.సాయిప్రసాద్, వైన వీన్, ఎన్.కృష్ణకుమారి, కె.ఆశీర్వాదం, డి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు పి.నాగాంజనేయులు అన్నారు. పట్టణంలో వివిధ ప్రాంతాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. రైల్వే స్టేషన్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు తమ ఆటోలతో రేపల్లె నుంచి పెనుమూడి వరకు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గోట్టుముక్కల బాలాజీ, శ్రీనివాసరావు ,శివశంకర్, దుర్గారావు, నాగరాజు, ఏసుదాసు, వీరబాబు, సాంబయ్య, కమలాకర్‌రావు పాల్గొన్నారు.



సంపద తయారీ కేంద్రం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు



బాపట్ల: మాట్లాడుతున్న సీఐ రాంబాబు



కొల్లూరు: తోకలవారిపాలెంలో జెండా ఆవిష్కరిస్తున్న కృష్ణమోహన్



కొల్లూరు: జెండా ఆవిష్కరణ వేడుకలో నాయకులు



కర్లపాలెం: పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కాసులరెడ్డి



కర్లపాలెం: ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించిన నాగిరెడ్డి



బాపట్ల: కార్యక్రమంలో మేకల ప్రసాద్ తదితరులు

ఘనంగా వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు



కేకు కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఈవూరి గణేష్, నేతలు

రేపల్లె: రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్‌సీపీ బాపట్ల జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుళ్ళల్లపల్లిలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కేవీ కృష్ణారెడ్డి, చెరుకుపల్లి మండల కన్వీనర్ దుండి వెంకటరామిరెడ్డి, నాయకులు చిమట బాలాజీ , తుమ్మ కృష్ణారెడ్డి, చౌటూరి రమేష్ ,శివ ,శేషు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడికి బార్ అసోసియేషన్ నిరసన



నిరసన తెలియజేస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు

బాపట్ల: ఇటీవల జరిగిన ఉగ్రదాడికి నిరసనగా జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రధాన ద్వారం వద్ద గురువారం ప్రదర్శన నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కంచర్ల అవినాష్ నాయకత్వం వహించారు. అవినాష్ మాట్లాడుతూ ఉగ్రవాదులపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శుక్రవారం కూడా కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్, సీనియర్ న్యాయవాదులు జెడ్ బాషా, డి. భాస్కరరావు, వై.నరేష్, ఉపాధ్యక్షుడు కె.రవి, ప్రధాన కార్యదర్శి సి.హెచ్ రామాంజనేయులు, ఐ. నరేష్, డి. ఫిలిప్, లేళ్ల శ్రీనివాసరావు, కంచర్ల రవిబాబు, నాగమోహిని, మాధురి, తోట రామాంజనేయులు, స్టాన్లీ విమల్ కుమార్, డి. కిషోర్, బండి రామ్మూర్తి, రామకోటి, తాత వెంకటేశ్వరరావు, గ్రంధి సాంబశివరావు, ఏసుబాబు, గవిని శ్రీనివాసరావు, నాగ ప్రసాద్, మాన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



రేపల్లె: జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఓల్డ్ టౌన్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు ప్రారంభించారు. మాట్లాడారు. తొలిరోజు చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ కన్వీనర్ రాసంశెట్టి మహేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రేపల్లె టౌన్ తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నెహ్రూ బొమ్మ సెంటర్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మణిలాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు ధర్మరాజు, లోయ బాబు, భిక్షాలు, గోవాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై సమావేశం



రైతులతో సమావేశమైన సయ్యద్ అక్తర్ హుస్సేన్

వేమూరు: రైతులందరూ తమ పొలాలలో భూసార పరీక్షలు చేయించుకోవాలని బాపట్ల రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ సయ్యద్ అక్తర్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలో రైతులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మూడు పంటల తరువాత తప్పని సరిగా భూ సార పరీక్షలు చేయించుకోవాలన్నారు. సిఫారసు మేరకు ఎరువులు వాడకం చేపట్టాలని ఆయన సూచించారు. మండల వ్యవసాయాధికారి చందోలు సునీత మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు గ్రామ వ్యవసాయ అధికారులు ద్వారా చేయించుకోవాలని ఆమె తెలిపారు.

5న అమ్మనాన్నల కల్యాణం



బాపట్ల టౌన్: బాపట్ల జిల్లాలో ఎంతో ప్రసిద్ధి చెందిన జిల్లెళ్ళమూడి అమ్మనాన్నల కల్యాణ మహోత్సవం ఈ నెల 5వ తేదీన జరుగనుంది. ఈ మేరకు విశ్వజననీ పరిషత్ కోశాధికారి సుబ్రమణ్యం తెలిపారు. ఈ మహోత్సవంలో భాగంగా గురువారం బాపట్ల మండలంలోని జిల్లెళ్ళమూడి గ్రామంలో వేంచేసియున్న అనసూయ(అమ్మ), నాగేశ్వరులు(నాన్న)లను వధూవరులుగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దానిలో భాగంగా ఐదురోజుల పాటు అనసూయ మహాదేవి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయి. ఉచితంగా సామూహిక ఉపనయన కార్యక్రమాలు ఉంటాయి.

ల్యాప్‌టాప్ మర్చిపోయిన ప్రయాణికుడు

తెనాలిరూరల్: రైలులో ప్రయాణికుడు ల్యాప్‌టాప్ బ్యాగును మర్చిపోయాడు. జీఆర్పీ పోలీసులను ఆశ్రయించగా గురువారం అందజేశారు. పట్టణానికి చెందిన యాకూబ్‌బాషా తన కుటుంబంతో కలసి హైదరాబాద్ వెళ్లి బుధవారం రాత్రి తిరిగి వచ్చాడు. గుంటూరులో రైలు దిగి తెనాలి వచ్చేందుకు గుంటూరు–రేపల్లె ప్యాసింజర్ రైలు ఎక్కారు. రైలులో ల్యాప్‌టాప్ ఉన్న బ్యాగును మర్చిపోయి తెనాలిలో దిగిపోయాడు. గ్రహించి వెంటనే జీఆర్పీ పోలీసులను ఆశ్రయించగా పోలీసులు రేపల్లె ఔట్‌పోస్ట్ సిబ్బందికి సమాచారమిచ్చి బ్యాగును గుర్తించి గురువారం యాకూబ్‌బాషాకు అప్పగించారు.

వేర్వేరు ఘటనల్లో ఇరువురు ఆత్మహత్య

తెనాలిరూరల్: ఉరి వేసుకుని కూలీ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని అంగలకుదురు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎం. కోటేశ్వరరావు (45) కూలి పనులకు వెళుతుంటాడు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాల నేపథ్యంలో బుధవారం రాత్రి ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అర్ధరాత్రి గమనించిన కుటుంబసభ్యులు తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య పార్వతి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్ఐ కె. ఆనంద్ తెలిపారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్య

మరో ఘటనలో ఆటో డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పట్టణ పాత ఆర్టీసీ డిపో ఏరియాకు చెందిన తరణి సాయికుమార్ (26) ఒక్కడే అద్దె ఇంట్లో నివసిస్తుంటాడు. ఆటో నడిపే ఇతను మద్యానికి బానిసయ్యాడు. ఆర్థిక ఇబ్బందులు, మత్తుకు బానిసవడంతో గురువారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గమనించి అతని సోదరుడికి సమాచారమివ్వడంతో మృతదేహాన్ని పరిశీలించి వన్‌టౌన్ పోలీసులకు తెలిపాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆ చట్టంతో ఆటో డ్రైవర్లకు నష్టం

తెనాలిరూరల్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన న్యాయ సంహిత చట్టం వలన ఆర్టీసీ, ఆటో ట్రాన్స్‌పోర్ట్ రంగాలు బలైపోతాయని ఆ కార్మికులు వీధిన పడే ప్రమాదం ఉందని సీఐటీ యూ నాయకుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట గుర్రం జాషువా ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం జండా ఆవిష్కరణ చేసి ఆయన మాట్లాడారు. ఈ పూరి ప్రసాదరావు అధ్యక్షత వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాల వలన ఊబర్, ఓలా వంటి పెద్ద సంస్థలకే అవకాశం ఉందని, చిన్న చిన్న కార్మికులు నష్టపోతారని చెప్పారు. ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో ఎం. యా కోబు, మేకల ప్రసాద్, గుంటూరు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కులగణనకు కేంద్రం సంసిద్ధతపై బీసీ సంఘం హర్షం

తెనాలి: జనాభా గణనతోపాటు కులగణన చేసేందుకు అంగీకరిస్తూ కేంద్రం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవటంపై ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం హర్షం వ్యక్తంచేసింది. స్థానిక వహాబ్‌రోడ్డులో దొడ్డపనేని ఇందిర విగ్రహం ఎదుట దేశ ప్రధాని నరేంద్ర మోదీ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బీసీ కులగణన కోసం రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు ఎంతోకాలంగా ఉద్యమిస్తున్న విషయం తెలిసిందేనని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లోనూ నిరాహార దీక్షలు చేయటంతో అన్ని రాష్ట్రాల్నుంచి కులగణనకు సానుకూలత వ్యక్తమైందని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం కూడా కులగణనకు సంసిద్ధతను వ్యక్తంచేయటం సానుకూల పరిణామమని చెప్పారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు కుర్రా శ్రీను, 19వ వార్డు కౌన్సిలరు పసుపులేటి త్రిమూర్తి, 13వ వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత, వెల్లిల రాఘవ, మునిపల్లి వంశీ, జొన్నాదుల మురళి, రమేష్, పోతురాజు, షేక్ కాలేషా పాల్గొన్నారు.

ముగిసిన డైనమిక్ కిడ్స్ క్యాంప్

తెనాలిఅర్బన్: జీసస్ కాల్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో చెంచుపేటలోని ప్రెయర్ టవర్‌లో జరుగుతున్న డైనమిక్ కిడ్స్ క్యాంప్ గురువారంతో ముగిసింది. బైబిల్ వాక్యాల కంఠస్థం, క్రైస్తవ పాటలు, సంగీతం వంటి పోటీలను నిర్వహించారు. విజేతలక సర్టిఫికేట్లు అందజేశారు.